ప్రేమయే మోక్షం

ద్వేషమే బంధం

# సువర్ణప్రభాసోత్తమధర్మసంచారమ్



సద్గురు శ్రీ చిట్టిబాబాజీ సంస్థానం

ఆకాశం ఆవలి ఆదిమంగా వర్ధిల్లుతున్న ధర్మం తన తేజోవంతమయిన స్పర్శతో మనల్ని పునీతులను చెయ్యాలనీ పంకిలమయిన ప్రపంచంలోంచి మనమంతా కిందామరలమై వికసించడానికి చేసే సువర్ణప్రభాసోత్తమధర్మసంచారం స్వస్తిశ్రీ చాంద్రమాన విజయనామ సంవత్సర ఉత్తరాయణం వైశాఖ శుద్ధ తదియ సోమవారం మృగశిరా నక్షత్రయుక్త మిధున లగ్నమందు ఉ. గం.9.24ని.లకు (ఆంగ్లమానం ప్రకారం 13.05.2013 తేదీన) ప్రస్థానంగానుంది.

కాలానంతర జలప్రళయాన్ని తాళగలిగి నిలిచే వొకానొక రావాకు మీద దైవశిశువు తన కాలి బొటనవేలిని నోట్లో పెట్టుకుంటున్న దృశ్యం. అనూహ్యమయిన యీ ప్రతీక నూతన సృష్టికి ఆరంభం. అట్టి చైతన్యాన్ని స్ఫురింపచేసే తేజోవంతమయిన ప్రభాతాన్ని సువర్ణప్రభాసము అంటారు. లోకం యావత్తూ సూర్యుని పసిడి కిరణాల స్వచ్ఛతతో ధర్మం దేదీప్యమానంగా వెలుగొందుతుంది. అట్టి ప్రభాతానికి మచ్చలేని రెండు తెల్లగుర్రాలు ప్రతీక. వాటిని రథంగా అమర్చినప్పుడు దాన్ని పురుషులలో ఉత్తముడయినవాడు మాత్రమే అధిరోహించగలుగుతాడు. అట్టి పురుషోత్తముడు రాముడు.

వరుసగా మూడు మార్లు మా సంస్థానం వారు నిర్వహించిన శ్రీ సీతారామకళ్యాణ మహోత్సవాలలో పట్టాభిషిక్తుడయిన రాముడి ధనస్సు ద్వారా విడవడిన కాలమనే బాణానికుండేది స్థిరసంకల్పం. అది మూర్తీభవించిన కలియుగ అవతారం శ్రీ శివరామకృష్ణ బుద్ధచైతన్య ప్రభు చిట్టిబాబాజీ వారు. వారు ఆచరించి చేపట్టిన శ్రీరామనామకోటి భక్తినీరాజనస్వరూపమయి నూటయెనిమిదికోట్ల భానకాలుగా ధర్మసంచార రథంలో అమరి వుంటాయి. నిర్వికల్పావస్థకు శుద్ధయామినీముకుళ రూపమయిన సాక్షాత్పాండురంగడు నూటయెనిమిది విగ్రహాల రూపంలో తరలి వస్తూంటాడు. అంతటి ఘనప్రస్థానాన్ని మాటలు ప్రస్తుతించలేవు గనుక చతుర్వేదాల్నీ పలికించవలసిందిగా అయా సంహితల ఘనపాఠాన్ని గ్రహించిన ఋత్వికులను కోరడం జరిగింది. అష్టాదశధాతుయుక్త హోమాలనేకం నిర్వహించాలని సంకల్పం.

సేతుబంధ కావ్యకర్త ప్రవరసేనుడు లోకాన్ని విష్ణుచిత్తమయినటువంటిదిగా వర్ణిస్తూ విష్ణుచిత్తం సువర్ణప్రభాసోత్తమమయినదని చెప్తాడు. పసిడిరంగులో వున్న సూర్యకిరణాలు నిద్రిస్తున్న లోకాన్ని తట్టి లేపుతాయి. యిది నిత్యమూ జరిగేదే. కానీ సూర్యకిరణాల తేజస్సు వుత్తమమయినదిగా యెప్పుడు గుర్తింపబడుతుందంటే అవి తాకినంతనే తామరలు విచ్చుకుంటాయి. అది అనంత సంకల్పసిద్ధిలోని అంతిమదశ మాత్రమే. తామర సంకల్పబలంతో స్వనిర్మిత ముకుళితమై ఆకాశానికేసి చూస్తుందట. అది చేసే నిరీక్షణ ఫలప్రదమైనప్పుడు ఉదయించే సూర్యుడి కిరణాలు వుత్తమమయినవని ప్రవరసేనుని కవిహృదయం. యిక్కడ తామర మనిషికి ప్రతీక. మనుషులు సంకల్పంతో నిష్ణాతులయినప్పుడు వారి స్థిరచిత్తానికి ముగ్ధుడయిన భగవానుడు తన కరుణని కిరణాలుగా ప్రసరిస్తాడు. అట్టి కరుణ సువర్ణప్రభాసోత్తమమయినది.

అటువంటి నిష్ణాతమయిన సంకల్పం మనందరిలోనూ కలుగజేయడానికి జరిగే ధర్మసంచారం యిది. విశ్వమానవ కళ్యాణకారకాలయినటువంటి అనేక ప్రయోగాలని కేవలసంకల్పంతో సద్గురు శ్రీ చిట్టిబాబాజీ సంస్థానం చేపడుతోంది. అవి దైవాదర్శంగా మాత్రమే కాక సమాజహితమయినటువంటివిగా భాసిల్లడం చేత ఆ సంకల్పం ఆధ్యాత్మికానుభవం అవుతోంది. సద్గురు శ్రీ చిట్టిబాబాజీ సంస్థానం చేపట్టిన సమాజహిత కార్యక్రమాలన్నీ మానవసంకల్పంలో వున్న దైవత్వానికి నిలువెత్తు నిదర్శనాలు. యిటువంటి మరిన్ని మానవీయమయిన సంకల్పాలు మాకుతోడు కావాలని ఆకాక్షింస్తున్నాము. తృణమూ ఫణమూ అర్ఘ్యకర్పూరమూ స్ఫటికమూ తామ్రకటకమూ మధుసందోహమూ పూర్ణవరాహాదులను దానములలోకెల్లా వుత్తమమయినవిగా సంప్రదాయము యెంచుతున్నది. వాటన్నింటితోనూ మా సంకల్పానికి యెదురుకోలు పలకవలసిందని వినమ్రసూచన.

తెల్లని జోడు గుర్రాలరథం. అందులో రాముడు బాణాన్ని సంధిస్తున్న పటచిత్రం. ప్రతిష్ఠాపనకు సిద్ధంగానున్న శివరామకృష్ణబుద్ధచైతన్య సద్గురు శ్రీ చిట్టిబాబాజీ వారి పంచలోహ విగ్రహం. నూటయెనిమిది కోట్ల రామనామం గల నూటయెనిమిది భాణకాలు. రథాన్ని అనుసరిస్తూ వచ్చే నూటయెనిది గోవులు. నూటయెనిమిది పాండురంగ విగ్రహాలు. వేదానికి నలుగురు చొప్పున నాలుగు వేదాలకి పదహారుగురు వేద పండితులు. నిరంతరాయణ హోమధూమమూ వేదఘోష. నలుప్రాంతాలుగా వున్న యిరవైరెండు జిల్లాల్లో సగటున మూడు మండలాల చొప్పున యెనిమిది నెలలు అనగా రెండువందల నలభయిమూడు రోజులపాటు సుమారు పదివేల కిలోమీటర్ల కైవారాన్నిచుడుతూ తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, శ్రీరామనగరం గ్రామంలోని సద్గురు శ్రీ చిట్టిబాబాజీ సంస్థానం వారు చేపడుతున్న సువర్ణప్రభాసోత్తమ ధర్మసంచారాన్ని భూరీవిరాళ సమాయుక్తంగా జయప్రదం చేసి సద్ధర్మ పుండరీక వికాసానికి యితోధికంగా తోడ్పడి ధన్యులుకండి.



www.chittibabaji.org
info@chittibabaji.org

www.pssuniverse.org
pssuniverse@gmail.com

pssuniverse

a service organisation of sadguru sri chittibabaji
samsthanam charitable trust



Donate

Sadguru Sri Chittibabaji
Samsthanam Charitable Trust,
Ac No: 107010100223706,
IFS Code : UTIB0000107,
Axis Bank, Rajahmundry.

Sadguru Sri Chittibabaji
Samsthanam Charitable Trust,
Ac No: 52134571012,
IFS Code : SBHY0020339,
State Bank of Hyderabad (SBH),
Rajahmundry.

సద్గురు శ్రీ చిట్టిబాబాజీ సంస్థానం
చారిటబుల్ ట్రస్ట్,
1-88, శ్రీరామనగరం,
రఘుదేవపురం,
సీతానగరం మండలం,
తూర్పు గోదావరి జిల్లా - 533 287.
ఆంధ్రప్రదేశ్, భారతదేశం.
ఫోన్స్ - +91 883 2458621,
94901 62050, 96765 90828.
ఫ్యాక్స్ - +91 883 2458623.

Sadguru Sri Chittibabaji
Samsthanam Charitable Trust,
1-88, Sriramanagaram,
Raghudevapuram,
Seethanagaram Mandal,
East Godavari District - 533 287.
Andhra Pradesh, INDIA.
Contact : +91 883 2458621,
94901 62050, 96765 90828.
Fax : +91 883 2458623.